బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

పోతారం(ఎస్)లో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సతీశ్‌కుమార్

హుస్నాబాద్‌రూరల్, జూన్ 14: మండలంలోని పోతారం(ఎస్)లో బీఆర్ఎస్ నాయకుడు పెసరు శ్రీనివాస్ తల్లి ఎల్లవ్వ ఇటీవల మృతిచెందింది. శుక్రవారం బాధిత కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ పరామర్శించారు. అక్కన్నపేట మండలంలోని పంతులు తండాలో ఇటీవల బస్సు ప్రమాదంలో మృతిచెందిన బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ లకావత్ మానస, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

మాట్లాడుతున్న ఎంపీపీ అరుణాదేవి

నంగునూరు, జూన్ 14 : మండల సర్వ సభ్య సమావేశం సాదాసీదాగా కొనసాగింది. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అరుణాదేవి అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం జరిగింది. ఖరీఫ్ సీజన్‌కు ముందే రైతు భరోసా పథకం ద్వారా పెట్టుబడి సహాయంతో పాటు రుణమాఫీ చేయాలని ఎంపీపీ తీర్మానం ప్రవేశపెట్టగా ఎంపీటీసీ సభ్యులందరూ ఆమోదం తెలిపారు. వ్యవసాయం, పశుపోషణ, వైద్యారోగ్య శాఖ, పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విద్యుత్, మిషన్ భగీరథ, విద్యాశాఖల పనితీరును అధికారులు వివరించారు. మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి గైర్హాజరయ్యే అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ సభ్యులు తీర్మానించారు. గ్రామాలకు కేటాయించిన ప్రత్యేకాధికారులు సైతం సర్వసభ్య సమావేశానికి గైర్హాజరవుతున్నారని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గైర్హాజరవుతున్న అధికారులకు నోటీసులు పంపిస్తామని ఇన్‌చార్జి ఎంపీడీవో వేణుగోపాల్ సమాధానం ఇచ్చారు. సమావేశంలో జడ్పీటీసీ తడిసిన ఉమ, వైస్ ఎంపీపీ రేణుక, పీఏసీఎస్ వైర్మన్ మహిపాల్‌రెడ్డి, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ఎంఈవోను సస్పెండ్ చేయాలి

ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

చేర్యాల, జూన్14: విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న చేర్యాల ఎంఈవోను వెంటనే సస్పెండ్ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్దన్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట ఏఐఎస్ఎఫ్ నాయకులు బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమైనా కార్యాలయంలో సిబ్బంది అందుబాటులో లేరని, ఫోన్ ద్వారా ఎంఈవోతో మాట్లాడితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో అనుమతులు లేకుండా కార్పొరేట్ పాఠశాలలు నడుస్తున్నా చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేశ్, జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్నకుమార్, జిల్లా నాయకులు చెట్ల సమ్మన్న, జిల్లా కౌన్సిల్ సభ్యులు సిద్దులు, సుమన్, యాసిన్ పాల్గొన్నారు.

కూలీలకు వరం ఉపాధి హామీ

ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీవో రామ్మోహన్

మద్దూరు(ధూళిమిట్ట), జూన్14: కూలీలకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వరంగా మారిందని ఎంపీడీవో రామ్మోహన్ అన్నారు. శుక్రవారం ధూళిమిట్ట మండలంలోని లింగాపూర్, జాలపల్లి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించారు. అంతకు ముందు ఆయా గ్రామాల్లో మిషన్ భగీరథ నల్లాల సర్వేను అధికారులు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీవో ఖాజామోహినుద్దీన్, పంచాయతీ కార్యదర్శులు రాజు, శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వేలం పాట ద్వారా రూ.35లక్షల ఆదాయం

మాట్లాడుతున్న డీఎల్‌పీవో లత

జగదేవ్‌పూర్, జూన్14: కూరగాయల మార్కెట్ తైబజార్, పశువుల రహదారి వేలం ద్వారా జగదేవ్‌పూర్ మేజర్ గ్రామ పంచాయతీకి రూ. 35లక్షల ఆదాయం సమకూరినట్లు డీఎల్‌పీవో, గ్రామ ప్రత్యేకాధికారి లత తెలిపారు. శుక్రవారం ఉదయం జీపీలో స్థానిక నాయకులు, అధికారుల సమక్షంలో నిర్వహించిన వేలం పాటలో కూరగాయల మార్కెట్ తైబజార్‌కు వేలం నిర్వహించగా జగదేవ్‌పూర్ గ్రామానికే చెందిన కొంపల్లి బాలకృష్ణ అత్యధికంగా రూ.6లక్షల పదహారు వేలకు దక్కించుకోగా పశువుల సంత రహదారికి గ్రామానికే చెందిన కోనేటి కిషన్ రూ.29లక్షలకు కైవసం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో చికెన్ మటన్ దుకాణాదారులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, ఎంపీటీసీ కవిత, ఎంపీవో శ్రీనివాసవర్మ, పంచాయతీ కార్యదర్శి హరిప్రసాద్, జీపీ సిబ్బంది మారెడ్డి, బాలయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విద్యా సదస్సును జయప్రదం చేయండి

జగదేవ్‌పూర్‌లో కరపత్రం ఆవిష్కరిస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

గజ్వేల్, జూన్ 14: గజ్వేల్ జోన్ టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 16న నిర్వహించ తలపెట్టిన విద్యా సదస్సును జయప్రదం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయేందర్‌రెడ్డి, మల్లికార్జున్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియంలో ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకుడు ప్రకాశ్‌రావు ఉద్యోగ విరమణ సందర్భంగా నిర్వహించే విద్యాసదస్సుకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ సదస్సులో 'సంక్షేమంలో సామాజిక విలువలు' అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ చింతకింది ఖాసీం, 'విద్యారంగ సంక్షోభం-కర్తవ్యాలు'అనే అంశంపై ఏపీటీఎఫ్ పూర్వ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఆట పాట మాట అనే అంశంపై అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క ప్రసంగిస్తారని తెలిపారు.

విద్యా సదస్సును విజయవంతం చేయండి

జగదేవ్‌పూర్, జూన్14: టీపీటీఎఫ్ గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో జరిగే విద్యాసదస్సును విజయవంతం చేయాలని జగదేవ్‌పూర్ మండలశాఖ అధ్యక్షుడు నేతిశంకర్,ప్రధాన కార్యదర్శి సత్తయ్య కోరారు. శుక్రవారం మండల వనరుల కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యాసదస్సు కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు జలంధర్‌రెడ్డి, అంకం వెంకటేశ్వర్లు, పోచం భాస్కర్, సోమాచారి, శోభారాణి, సునీత పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

భూంపల్లిలో విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న బక్కి వెంకటయ్య

వర్గల్: చిన్నారులకు అక్షరాభ్యాసంలో చేయిస్తున్న ఉపాధ్యాయులు

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న బడిబాట

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), జూన్ 14: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. బడిబాటలో భాగంగా శుక్రవారం అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని భూంపల్లి, రుద్రారం ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు గొప్పలకు పోయి ప్రైవేట్ బడుల్లో పిల్లలను చేర్పించి ఆర్థికంగా ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషన్, రాజేందర్, ఆర్.మల్లేశం, రామచంద్రం, బాలకిషన్, కరుణాకర్, శ్రీనివాస్, శ్రీ విద్య పాల్గొన్నారు.

వర్గల్‌లో సామూహిక అక్షరాభ్యాసం

వర్గల్,జూన్14: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఒకటో తరగతి విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌గౌడ్ పాల్గొని మాట్లాడారు. పాఠశాల హెచ్ఎం మధుసూదన్, సీఆర్‌పీ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వడ్డేపల్లిలో...

రాయపోల్, జూన్ 14 : మండలంలోని వడ్డేపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు, ఉపాధ్యాయులు విద్యాసాగర్, జీనత్ పాల్గొన్నారు.

కుకునూరుపల్లిలో..

కొండపాక(కుకునూరుపల్లి), జూన్ 14 : కుకునూరుపల్లి మండల కేంద్రంలోని మండల ప్రాథమిక పాఠశాలలో సరస్వతీ విగ్రహం ఎదుట విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వల్లంపట్లలో....

మద్దూరు(ధూళిమిట్ట), జూన్14: మద్దూరు మండలం వల్లంపట్ల ప్రాథమికోన్నత పాఠశాల, ధూళిమిట్ట మండలంలోని లింగాపూర్ ప్రాథమిక పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నోటు పుస్తకాలు పంపిణీ

చేర్యాల, జూన్ 14: మండలంలోని ఆకునూరు ఎంపీపీఎస్ ఎస్సీ కాలనీ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. కాంప్లెక్స్ హెచ్ఎం ఐలయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించగా బీఆర్ఎస్ మండల నాయకుడు జంగిటి భిక్షపతి విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు సొంత ఖర్చులతో అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం కర్రోళ్ల విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు కె.బాలమల్లు, సీఆర్పీ కనకరాజు, బీజేఆర్ యూత్ నాయకులు ముచ్చాల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకుడు ముచ్చాల వంశీ పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలు పంపిణీ

హుస్నాబాద్‌టౌన్, జూన్ 14: హుస్నాబాద్ ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో శుక్రవారం పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ వేముల మంజుల, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్. వెంకటయ్య, సీఆర్పీ జోత్స్నతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వల్లంపట్లలో చిన్నారులచే అక్షరాలు దిద్దిస్తున్న ఉపాధ్యాయులు

చేర్యాల: నోటు పుస్తకాలు అందజేస్తున్న హెచ్ఎంలు, బీఆర్ఎస్ నాయకులు

హుస్నాబాద్‌టౌన్: బాలికలకు పాఠ్యపుస్తకాలను అందజేస్తున్న రజితవెంకన్న

సీసీ రోడ్లు, డ్రైనేజీల మరమ్మతులకు నిర్ణయం

మాట్లాడుతున్న స్వరూపారాణీశ్రీధర్‌రెడ్డి

చేర్యాల, జూన్ 14: మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లోని సీసీ రోడ్లు, డ్రైనేజీలకు మరమ్మతు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణీశ్రీధర్‌రెడ్డి తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం పురపాలక సంఘం సాధారణ సమావేశం చైర్‌పర్సన్ స్వరూపారాణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, ఇన్‌చార్జి కమిషనర్లు మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు తదితర వాటిని చర్చించారు. అనంతరం పారిశుధ్య నిర్వహణ, వాహనాల మరమ్మతులు, నీటి సరఫరా, కాంట్రాక్టు ఉద్యోగుల వేతనాలు, నివాస యోగ్య ప్లాట్లను వ్యాపార యోగ్యమైన వాటిగా మార్చేందుకు అనుమతి, 2024-25 బడ్జెట్‌లోని వివిధ అంశాల పై ఆమోదం తీసుకున్నారు. డిమాండ్ నోటీసులు ప్రింటింగ్ కోసం అనుమతి, సీసీ రోడ్లు, సీసీ కల్వర్టులు, సీసీ డ్రైనేజీల మరమ్మతులు చేసేందుకు నిర్ణయించారు. బతుకమ్మ చెరువు దగ్గర మరమ్మతు పనులు చేయాలని తీర్మానించారు. సమావేశంలో వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు చెవిటి లింగం, మంగోలు చంటి, ఆడెపు నరేందర్, యాట కనకవ్వ, జుబేదాఖాతూన్, ఉడుముల ఇన్నమ్మ, ముస్త్యాల తారా, తుమ్మలపల్లి లీలా, పచ్చిమడ్ల సతీశ్‌గౌడ్, కోఆప్షన్ సభ్యులు ఆరోగ్యరెడ్డి, అంజనాదేవి, మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య, మేనేజర్ జె.ప్రభాకర్, ఏఈ శ్రీకాంత్, ట్రాన్స్‌కో ఏఈ తస్రీబ్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత

చెక్కులు అందజేస్తున్న రజితావెంకన్న

హుస్నాబాద్‌టౌన్, జూన్ 14: హుస్నాబాద్ పట్టణానికి చెందిన 47 మందికి శుక్రవారం కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న హాజరై చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత, కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతోనే రోగాలు దూరం

దోమల నివారణకు మందు స్ప్రే చేయిస్తున్న చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

హుస్నాబాద్‌టౌన్, జూన్ 14: పరిసరాలు శుభ్రంగా ఉంటే రోగాలు దరిచేరవని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని 5,16వ వార్డుల్లో శుక్రవారం డ్రైడే నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మురుగు కాల్వల్లో చెత్తాచెదారం తొలిగించడంతో పాటు మురుగునీటి గుంతల్లో దోమల నివారణ మందుచల్లించి ఆయిల్‌బాల్స్ వేయించారు. వర్షకాలంలో ప్రతి ఒక్కరూ ఇంటితోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని చైర్‌పర్సన్ సూచించారు. పాత వస్తువుల్లో వర్షపు నీటినిల్వతో దోమలకు నిలయంగా మారుతాయనే విషయాన్ని వివరించారు. కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ అనిత, కమిషనర్ టి. మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్లు భాగ్యారెడ్డి, జనగామ రత్నమాల, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, వార్డు అధికారులు మమత, వెంకటేశ్, వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో బోల్తాపడి నలుగురికి గాయాలు

గాయపడిన వారికి సహాయం చేస్తున్న స్థానికులు

కొండపాక(కుకునూరుపల్లి), జూన్ 14 : కుకునూరుపల్లి మండలం కోనాయిపల్లి గ్రామ శివారులోని మూలమలుపు వద్ద ఆటో బోల్తా పడి నలుగురికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోనాయిపల్లిలో అంగన్‌వాడీ టీచర్లు సమావేశం ముగించుకొని కుకునూరుపల్లికి ఆటోలో వెళ్తున్న క్రమంలో కోనాయిపల్లి గ్రామశివారులోని మూలమలుపు వద్ద ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో అంగన్‌వాడీ టీచర్లు జగదీశ్వరి, శ్రీదేవి, మంజులతో పాటు డ్రైవర్ యాదయ్యకు స్వల్పగాయాలయ్యాయి. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది మహేందర్, మహేశ్ గాయపడిన వారికి ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

సర్కారు బడి పునఃప్రారంభం

అలిరాజ్‌పేట ప్రాభుత్వ పాఠశాలను పునఃప్రారంభిస్తున్న ఎంఈవో,అధికారులు

జగదేవ్‌పూర్, జూన్ 14: మండలంలోని అలిరాజ్‌పేట గ్రామ ప్రభుత్వ పాఠశాలను తిరిగి ప్రారంభించినట్లు మండల విద్యాధికారి ఉదయభాస్కర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక మాజీ సర్పంచ్ లక్ష్మీచంద్రశేఖర్‌రెడ్డి మండల నోడల్ అధికారి మాధవరెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం సైదులుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ కరోనా సమయంలో విద్యార్థులు లేక పాఠశాల మూతబడిందన్నారు. ప్రభుత్వ ఆదేశాలతో మూతబడిన పాఠశాలను ప్రారంభించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దర్శి శ్రీనివాస్‌రెడ్డి, సీఆర్పీ దయానంద్, ఐఈఆర్పీ కరుణాకర్ పాల్గొన్నారు.

విద్యా సదస్సు కరపత్రం ఆవిష్కరణ

మిరుదొడ్డి: భూంపల్లిలో కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ర్యాకం మల్లేశం

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), జూన్ 14 : గజ్వేల్‌లో ఈ నెల 16వ తేదీన జరిగే టీపీటీఎఫ్ విద్యా సదస్సును విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు కోరారు. శుక్రవారం అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని భూంపల్లి జడ్పీ పాఠశాలలో కరపత్రాన్ని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శులు ర్యాకం మల్లేశం, గూడూరి శివాజీ విడుదల చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, భాగ్యమ్మ, వినయ్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్ ఎంపీకి సన్మానం

రఘునందన్‌రావును సన్మానిస్తున్న నాయకులు

రాయపోల్, జూన్ 14 : మెదక్ ఎంపీగా గెలుపొందిన రఘునందన్‌రావును శుక్రవారం బీజేపీ మండల నాయకులు ఘనంగా సన్మానించారు.బీజేపీ మండల అధ్యక్షుడు రాజ గౌడ్ ఆధ్వర్యంలో సిద్దిపేటలో వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు సన్మానం చేశారు.కార్యక్రమంలో బీజేపీ మండల సీనియర్ నాయకుడు నీల స్వామి,యువజన నాయకులు కొత్తపల్లి స్వామి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీ

కుకునూరుపల్లిలో ఫర్టిలైజర్ దుకాణంలో తనిఖీ చేస్తున్న వ్యవసాయాధికారులు

కొండపాక(కుకునూరుపల్లి), జూన్ 14: కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాల్లో శుక్రవారం ఏడీఏ బాబునాయక్ ఆధ్వర్యంలో వ్యవసాయశాఖ అధికారులతో కలిసి టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కలిసి తనిఖీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏవో ప్రియదర్శిని, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సరేందర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం..ప్రాణదానం

గజ్వేల్‌లో రక్తదాన శిబిరంలో పాల్గొన్న డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్

గజ్వేల్, జూన్ 14: రక్తదానం ప్రాణదానంతో సమానమని జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ దవాఖానలో ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడారు. మీరు చేసే రక్తదానంతో ఓ నిండుప్రాణాన్ని రక్షించవచ్చని, వివిధ రకాలైన ఆపరేషన్లు చేసే సమయంలో రక్తం చాలా అవసరం ఉంటుందన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ సాయికిరణ్, వైద్యులు శ్రీదేవి, ప్రణయ్‌రాజ్, బాల్‌బేరసింగ్, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, ఏవో బాన్సుల్, వాసుదేవ్, రాము తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో..

సిద్దిపేట టౌన్, జూన్ 14: రక్తదానం ప్రాణదానంతో సమానమని సిద్దిపేట వాసవి క్లబ్ ప్రతినిధి పుల్లూరి శ్రీనివాస్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మర్యాల వాణి అన్నారు. వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం శుక్రవారం జరిగింది. సిద్దిపేట ప్రభుత్వ దవాఖాన రక్తనిధి కేంద్రంలో గుండే శ్రీనివాస్, యంసాని శ్రీనివాస్ రక్తదానం చేశారు. డాక్టర్ స్వాతి, వైద్య సిబ్బంది చంద్రం, రమేశ్, ఆంజనేయులు, ఇమ్రాన్, ప్రణీత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'ధరణి' దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

సిద్దిపేట కలెక్టరేట్, జూన్14: ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని రెవెన్యూశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ సూచించారు. శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ధరణి దరఖాస్తుల వివరాలపై సమీక్షించి వాటిని త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 13 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, మండలాల వారీగా ఆర్డీవోలు, తహసీల్దార్లతో ప్రత్యేకంగా సమీక్షిస్తూ దరఖాస్తులను త్వరగా పరిశీలించి ఆన్‌లైన్‌లో రిపోర్టు పంపించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ మనుచౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, గజ్వేల్, హుస్నాబాద్ ఆర్డీవోలు బన్సీలాల్, రామ్మూర్తి, తహసీల్దార్లు, ధరణి జిల్లా కో ఆర్డినేటర్ పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

చేర్యాల, జూన్ 14 : టాస్క్‌పేరిట సైబర్ మోసాలు జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ శ్రీను సూచించారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు కొన్ని మెసేజ్‌లు పంపుతూ అందులో పేర్కొన్నట్లు టాస్క్ పూర్తిచేస్తే డబ్బులు మీ ఖాతాలో డబ్బులు వేస్తామని చెప్పి మోసాలు చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి మెసేజ్‌లు వస్తే అనుమానించాల్సిందేనని, ఆన్‌లైన్‌లో సైబర్ మోసాలు పెరుగుతున్నందున వీలైనంత వరకు అనుమానాస్పద మెసేజ్‌ల లింక్స్‌ను ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయవద్దన్నారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు అడుగుతున్నట్లు గమనిస్తే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిగా రవీందర్‌గౌడ్

హుస్నాబాద్, జూన్ 14: సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిగా హుస్నాబాద్ పట్టణానికి చెందిన చీకట్ల రవీందర్‌గౌడ్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కే వీరస్వామిగౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. నియామక పత్రాన్ని హుస్నాబాద్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రంజిత్‌గౌడ్, సంపత్‌గౌడ్, ఎల్ల య్యగౌడ్, రాంబాబుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సత్యంగౌడ్, నారాయణగౌడ్, ముత్తయ్యగౌడ్, రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు

బెజ్జంకి, జూన్ 14: ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై కృష్ణారెడ్డి హెచ్చరించారు. మండలంలోని తోటపల్లి శివారు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను శుక్రవారం పోలీసులు పట్టుకున్నారు. మోయతుమ్మెద వాగు నుంచి ఇసుక అక్రమంగా తరలించకుండా జేసీబీ సహాయంతో కందకం తీయించారు.

ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి

గజ్వేల్, జూన్ 14: ఆల్బెండజోల్ మాత్రలను ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని, అందుకు ప్రతి పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేయాలని వైస్ ఎంపీపీ బి.కృష్ణగౌడ్ అన్నారు. శుక్రవారం అధికారులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయాలన్నారు.

ఉత్సవాలకు